ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

● సీనియర్ ఓటర్లను సత్కరించిన అధికారులు

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే ఓటు ఒక్కటే ఆయుధం అని అభ్యర్థి వ్యక్తిత్వాన్ని గుర్తించి పాలకులుగా ఎన్నుకోవటానికి ఓటు వజ్రాయుధం లాంటిదని వన్ టౌన్ సీఐ అడబాల శ్రీనివాస్, జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాల్లో భాగంగా తాలూకా ఆఫీస్ ప్రాంగణంలోని క్విట్ ఇండియా స్థూపం వద్ద నుంచి కేజీఆర్ఎల్ జూనియర్ కళాశాల శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల, డీఎస్ఆర్ ఎన్ సీసీ దళాలతో ఓటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ ఓటర్లును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భీమవరం సబ్ ట్రెజరీ ఆఫీసర్ ఎస్టీఓ అల్లూరి రవివర్మ, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నందమూరి రాజేష్, నరహరిశెట్టి కృష్ణ, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

డీఎన్నార్ కళాశాల వద్ద

సాక్షి, భీమవరం: స్థానిక డీఎన్నార్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ శాంతకుమారి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ పి.రామకృష్ణంరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.అనిల్ దేవ్, సోమయ్య, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో ర్యాలీ చేస్తున్న డీఎన్నార్ కళాశాల విద్యార్థులు



కాళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కాళ్లలో..

కాళ్ల: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కాళ్ల తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టీపీ కృష్ణారావు మాట్లాడుతూ ఓటరు నమోదు ఆవశ్యకతను, ఓటు హక్కు విలువలను వివరించారు. అలాగే కలవపూడితో పాటు మండలంలో పలు గ్రామాల్లో సీనియర్ ఓటర్లను సత్కరించారు. అనంతరం కాళ్ల హైస్కూలు విద్యార్థులతో ఓటు ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.స్వాతి, ఆర్ఐ రాఘవరాజు, వీఆర్వోలు శివనాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో...

ఉండి: అర్హులైన ప్రతీ ఒక్కరూ తమ ఓటు నమోదు చేయించుకోవాలని ఇది అర్హులందరి భాధ్యత అని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.రవికుమార్ అన్నారు. బుధవారం ఉండి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని తహసీల్దార్ ఎం రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఓటర్లను సత్కరించడం, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్వీఎస్ నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ టీ శ్రీనివాస్, ఆర్ఐ వి.ఆంజనేయులు, ఈఓపీఆర్‌డీ కె.కొండలరావు, గ్రామ కార్యదర్శి పి.శ్రీనివాసరాజు, టీచర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో...

ఆకివీడు: ఓటు హక్కును వజ్రాయుధంగా వినియోగించుకోవాలని పశ్చిమ గోదావరి జిల్లా ఎన్నికల నిఘా కన్వీనర్ బొబ్బిలి బంగారయ్య పిలుపునిచ్చారు. ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం మండలంలోని పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫెర్టిలైజర్స్ భవనంలో జరిగిన కార్యక్రమంలో బంగారయ్య మాట్లాడుతూ ఓటును అమ్ముకోవద్దని, నమ్ముకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీటీ రాజ కిషోర్, ఎంపీడీఓ శ్రీకర్, ఎంఈఓ రవీంద్ర పాల్గొన్నారు. అలాగే చెరుకుమిల్లి పంచాయతీలో సీనియర్ సిటిజన్స్ అల్లూరి రామలింగరాజు, లంక రాముడు, బూరగ వెంకటరత్నం, చింతోజు బ్రహ్మం, కమతం ప్రకాశం, పడమట వెంకటేశ్వరరావులను సర్పంచ్ నందమూరి ప్రకాశం, దాట్ల చిట్టి సుబ్బరాజు, మంతెన సీతారామరాజు, సైదాల సూర్యనారాయణ సత్కరించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఓటు ముద్ర గుర్తు ఆకారంలో కూర్చుని ఓటు విలువను తెలియజేశారు.



ఉండిలో సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న దృశ్యం



భీమవరంలో సీనియర్ ఓటర్లును సత్కరిస్తున్న దృశ్యం



చెరుకుమిల్లిలో సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న దృశ్యం

క్లుప్తంగా

ఎమ్మెల్యే బాలరాజుకు పరామర్శ

ఆకివీడు: అస్వస్థతకు గురై రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజును క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు పాతపాటి సర్రాజు బుధవారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడానని ఆయన ఆరోగ్యానికి ఏవిధమైన ఇబ్బంది లేదని, కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు చెప్పినట్లు సర్రాజు వివరించారు.

ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



ఉండి పీహెచ్‌సీలో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీ హరినారాయణరాజు

ఉండి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. బుధవారం పీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు వైద్యాధికారులు,సిబ్బంది సూచనలను పరిగణలోకి తీసుకుని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సహకారంతో ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. ఆపరేషన్ థియేటర్ ఆధునికీకరణ, ఆసుపత్రిలో కావలసి ఫర్నీచర్, ఆధునిక సామగ్రి కొనుగోలుకు ప్రతిపాదనలు అందజేశామన్నారు. రోగులకు ఎక్కడా ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. కార్యక్రమంలో ఉండి,కలిసిపూడి గ్రామ సర్పంచ్‌లు కమతం సౌజన్యబెనర్జీ, కేశబోయిన జానకీశ్రీనివాస్, ఎంపీడీఓ ఏవీ అప్పారావు, వైద్యాధికారి ధర్మతేజ్ తదితరులు పాల్గొన్నారు.

11న జాతీయ లోక్ అదాలత్

పాలకోడేరు: ఫిబ్రవరి 11న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాన్ని ప్యానల్ లాయర్ బి.లోకేశ్వరరావు అధ్యక్షతన విస్సాకోడేరు గ్రామ సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే నెల 11న రాష్ట్ర జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్‌ను భీమవరంలోని అన్ని కోర్టు సముదాయాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడతగిన క్రిమినల్ కేసులలో ఉన్న, సివిల్ కేసులలో చెక్ బౌన్స్ కేసుల్లో ఉన్న కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్.రమేష్, సునిల్ కుమార్, పీఎల్‌వీ కమల్ రాజు, సచివాలయ కార్యదర్శి ప్రసాద్ జార్జి తదితరులు పాల్గొన్నారు.

ఏబీఎస్‌వీకేకు కుర్చీల అందజేత

భీమవరం(ప్రకాశం చౌక్): వైద్య ,విద్య, సాంఘిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రానికు రైస్ మిల్లర్ సామంతపూడి సూర్యనారాయణ రాజు బుధవారం 100 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ కే ట్రస్ట్ చైర్మన్ బి.బలరాం మాట్లాడుతూ సహాయ సేవా కార్యక్రమాల నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, దంతులూరి నారాయణ రాజు (గోపి), వేగేశ్నవెంకట సూర్యనారాయణ రాజు, వెంకట సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం తనిఖీ

వీరవాసరం: స్థానిక భవిత కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ప్రత్యేక విద్య కోఆర్డినేటర్ ఎన్‌కే అన్నపూర్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.శ్యామ్ సుందర్, హెచ్ఎంలు బి.కృష్ణారావు, ఎం.రాజబాబు, పి.కెనడీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

పాలకోడేరు: ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన సంఘటన ఇది. అమలాపురం డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు ముందు సైకిల్‌పై వెళ్తున్న నందం అప్పారావు (తాపీ మేస్త్రి)ను ఈ నెల 18న శృంగవృక్షం హైస్కూల్ వద్ద ఢీకొనడంతో తలకు తీవ్రంగా గాయమైంది. అప్పటి నుంచి భీమవరం ప్రైవేటు ఆస్పత్రిలో కోమాలో ఉన్నాడు. చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. కుమారుడు సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ పాలనకు ప్రజల అండ

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని పథకాలు రూపొందించి అమలు చేస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయో? లేదో? అని ఆరా తీసి గత మూడున్నరేళ్లుగా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధి గురించి వివరించారు. ఇదే తరుణంలో పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి చిన్నపాటి సమస్యలను తీసుకురాగా అక్కడే ఉన్న వివిధ శాఖల అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతంపైగా అమలు చేశారన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంతో పాటుగా జలజీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. నాడు నేడు పథకం ద్వారా నియోజకవర్గానికి సుమారు రూ. 22 కోట్లతో సర్కారు పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల కంటే ధీటుగా అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహ రాజు, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరిసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, తహసీల్దార్ వై. రవికుమార్, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, కో ఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్, చందు నాని, కోట ఏసురత్నం, కాటూరి ఎస్సై, ఎడ్లపల్లి లక్ష్మణ స్వామి, తులా రాంబాబు, దేవ భక్తుల దుర్గ, సర్పంచ్‌లు కోళ్ల బాలకృష్ణ, నాగిడి నారాయణస్వామి పాల్గొన్నారు.



యనమదుర్రులో సంక్షేమ లబ్ధి గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

పథకాలు ప్రజలకు పారదర్శకంగా చేరాలి

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రభుత్వ పథకాలు ప్రజలకు పారదర్శంగా చేరేలా సచివాలయం సిబ్బంది పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జేవి మురళీ సచివాలయం సిబ్బందికి సూచించారు. బుధవార భీమవరం పురపాలక సంఘం పరిధిలోని 12 ,13,15,16 వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండర్, గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార నివేదిక తదితర వాటిని అయన పరిశీలించారు. ఈ నెలలో ప్రభుత్వం అమలు చేసే పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సోషల్ ఆడిట్ చేశారా? లేదా? అని పరిశీలించారు. సచివాలయంలో వున్న అర్జీల నమోదు రిజిస్టర్‌ను పరిశీలించి తిరస్కరించిన అర్జీల వివరాలను అయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దారు వై.రవి కుమార్, పురపాలక సంఘం సహాయ కమిషనర్ బి.జ్యోతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వార్డు సచివాలయాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ మురళి

గణతంత్ర ఏర్పాట్ల పరిశీలన

భీమవరం(ప్రకాశం చౌక్): స్థాకలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం నిర్వహించనున్న భారత గణతంత్ర దినోత్సవాల ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి మురళి బుధవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. సౌండ్‌సిస్టం ఇబ్బంది లేకుండా తనిఖీ చేసుకోవాలన్నారు. లైవ్ స్ట్రీమింగ్ కు అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను పక్కగా ఉండాలని అధికారులకు సూచించారు. గణతంత్ర వేడుకను తిలకించడానికి వచ్చే ప్రజలకు తాగునీటిని సిద్ధంగా ఉంచాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్రజలకు అందుబాటులో వైద్యం

భీమవరం అర్బన్: గ్రామస్తులకు వైద్యాన్ని మరింత దగ్గరగా చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని యనమదుర్రు గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ కినిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకంలో దాదాపు 3వే లకు పైగా వ్యాధులకు మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లలోని కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నరాన్నారు. అనంతరం అశ్విని ఫిషరీస్ లిమిటెడ్ సహకారంతో నిర్మించే సాండ్ ఆలం, కార్బన్ ఫిల్టర్స్ పనులకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరావు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయరామ్, కో ఆప్షన్ సభ్యుడు బద్ధా శాంతారామ్ తదితరులు పాల్గొన్నారు.



విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

వెల్ఫేర్ అసిస్టెంట్లకు అవార్డులు

పాలకోడేరు/ఉండి: నూరు శాతం ఆధార్ సీడింగ్ పూర్తి చేసినందుకు బుధవారం స్థానిక సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ కనక దుర్గాభవాని అవార్డు అందుకుంది. భీమవరం విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ జేవీ మురళి, ఆర్‌డీఓ దాసి రాజు చేతుల మీదుగా బెస్ట్ బీఎల్‌డబ్ల్యూ అవార్డును స్వీకరించింది. అలాగే ఉండి మండలం వాండ్రం సచివాలయంలో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.ప్రశాంతికి మండల ఎలక్ట్రికల్ ప్రాక్టీస్ అవార్డును జాయింట్ కలెక్టర్ మురళీకృష్ణ బుధవారం అందజేశారు. ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు లభించడంపై అవార్డు అందుకున్న వారు మండల, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వీరవాసరం పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

వీరవాసరం: ప్రజల ఆరోగ్యం కోసం సిబ్బంది ప్రత్యేక సిబ్బంది కనబరచాలని డీఎంఅండ్‌హెచ్‌వో డా.డి మహేశ్వరరావు అన్నారు. వీరవాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీరవాసరంలో పీహెచ్‌సీలోని ఎంపీహెచ్‌ఈవోలు, ఎంపీహెచ్‌ఎస్‌లకు రెండు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

సాక్షి, భీమవరం: ప్రజా పోరాటాలు,ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కుపరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోరుతూ సీపీఐ, ఏఐటీయూసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం భీమవరంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రం ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం దురదృష్టకరమన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాని ఇన్‌చార్జ్ డీఆర్వో దాసి రాజుకు అందజేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 30న విశాఖలో కార్మిక మహాగర్జన నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చెల్లబోయిన రంగారావు, కలిశెట్టి వెంకట్రావు, ఎం.సీతారాం ప్రసాద్, సికిలే పుష్పకుమారి,కళింగ లక్ష్మణరావు, కిలారి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.